## తాగునీటి సమస్యను పరిష్కరించండి



**ఎమ్మిగనూరు, జూలై 25 (నవభూమి న్యూస్)** పట్టణంలో సంజీవి నగర్ సమీపంలో ఉన్న మక్కా మసీద్ దగ్గర లో ఉన్న కాలనీవాసులకు తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని తక్షణమే త్రాగు నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం రోజున ఏపీ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐ డబ్ల్యు) ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఏపీ మహిళా సమాఖ్య పట్టణ అధ్యక్ష కార్యదర్శులు వాణి, ఈరమ్మ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంజీవ్ నగర్ ప్రాంతంలో నీటి కొరత అధికంగా ఉందని గత కొన్ని సంవత్సరాల నుండి ఆ కాలనీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఆ కాలనీకి సంబంధించి ఎటువంటి తాగునీటి పైప్ లైన్ లేక బోరు నీళ్లను తాగడం వల్ల అనారోగ్యానికి గురై హాస్పిటల్ పాలవుతున్నారని వారు తెలిపారు. స్పెషల్ గ్రేడ్ వన్ స్థాయి మున్సిపాలిటీ నీటి సమస్య ఉండడం బాధాకరమని, కానీ ఆ కాలనీ ప్రజలకు ఎటువంటి సదుపాయాలు లేకపోయినా మున్సిపాలిటీ పనులు చెల్లిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. కాబట్టి తక్షణమే మున్సిపల్ కమిషనర్ స్పందించి తాత్కాలికంగా ఆ కాలనీకి మూడు రోజులకు ఒకసారి తాగినీటి వాటర్ ట్యాంకులు ఏర్పాటు చేసి కాలనీ ప్రజలను ఆదుకోవాలని వారు తెలిపారు. లేనిపక్షంలో కాలనీ ప్రజలతో పెద్ద ఎత్తున మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపడతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ మహిళా సమాఖ్య కార్యకర్తలు రాములమ్మ, రమీజా, షబానా, శ్యామలమ్మ, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ఏ.పీ స్టేట్ లీగల్ సెల్ ఇన్‌చార్జ్ అబ్దుల్ జబ్బర్‌కు అభినందనలు



**అద్దంకి, జూలై 25 (నవభూమి)** ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లీగల్ సెల్ ఇన్‌చార్జ్‌గా షేక్ అబ్దుల్ జబ్బార్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆయనకు మర్యాదపూర్వకంగా కలిసిన ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి షేక్ అబ్దుల్ రషీద్ (దిలీప్) మరియు బాపట్ల జిల్లా అధ్యక్షులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో మైనారిటీ హక్కుల పరిరక్షణకు, న్యాయ సేవల అందుబాటుకు షేక్ అబ్దుల్ జబ్బార్ నిబద్ధతతో పనిచేస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. షేక్ అబ్దుల్ జబ్బార్ ఇప్పటికే మైనారిటీల సమస్యలపై వివిధ ప్రాంతాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ, సామాజిక న్యాయం కోసం పాటుపడుతున్నారు. ఆయన నియామకంతో అసోసియేషన్ మరింత శక్తివంతం కావడమే కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా ముస్లిం మైనారిటీలకు అవసరమైన న్యాయ, సాంఘిక సహాయం మరింత వేగవంతం అవుతుందన్న అబ్దుల్ రషీద్ (దిలీప్) అన్నారు.

## ఖరీదైన వైద్యం సైతం పేదలకు అందించేందుకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారు

### సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని



**దెందులూరు జులై 25 నవభూమి :**పేదలకు సైతం అత్యంత ఖరీదైన వైద్యాన్ని అందిస్తూనే వారికి అవసరమైన మరింత ఆర్థిక సహాయాన్ని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందిస్తున్నారని దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ అన్నారు. శుక్రవారం దెందులూరు నియోజకవర్గంలోని పెదవేగి మండలం రామచంద్రపురం, బాపిరాజు గూడెం గ్రామాల్లో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, విజయరాయి సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు బొప్పన సుధా, బీసీ సెల్ దెందులూరు నియోజకవర్గ అధ్యక్షులు తలకొండ జమలయ్య, గ్రామ టిడిపి అధ్యక్షులు బొప్పన మార్కండేయులు, పార్టీ కార్యదర్శి గుండ్రు సుబ్బారావు తో కలిసి బాపిరాజు గూడెం, రామచంద్రపురం గ్రామాలకు చెందిన ఇది వల పలు సర్జరీ చేయించుకున్న బొప్పన వెంకటేశ్వరరావు, చలమాల నాగమణి, నరదల అమ్ములు, పామర్తి వెంకట రామకృష్ణ, బొప్పన రాము, బొల్లినేని వనజాక్షి, గాలింకి నిర్మల, కొనకాళ్ళ వేణుబాబు, బొప్పర వెంకట సుబ్బారావు మొత్తం తొమ్మిది మందికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి వచ్చిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. వారి వెంట టిడిపి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఈడుపుగంటి అనిల్ నాయకులు ఉన్నారు

## కార్గిల్ వీరుడు హాజీ భాష పేరుతో చందోలు ముఖద్వారం ఏర్పాటు చేయాలి

**బాపట్ల – నవభూమి :** కార్గిల్ వీరుడు అమర జవాన్ హాజీ బాషా పేరుతో చందోలు గ్రామానికి ముఖద్వార వాగ్దానాన్ని ఏర్పాటు చేయాలని మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు మాజీ సైనికులు జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ని కలసి వినతిపత్రం అందజేశారు. 1999 వ సంవత్సరంలో జరిగిన కార్గిల్ యుద్ధంలో అసువులు బాసిన చందోలు గ్రామ వాసి హాజీ బాషా పేరు మీద చందోలు గ్రామానికి ముఖ ద్వారం ఏర్పాటు చేస్తాము అని చెప్పిన వాగ్దానాన్ని అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ని కోరారు. అదేవిధంగా జిల్లా హెడ్ క్వార్టర్ అయిన బాపట్లలో వార్ మెమోరియల్ జిల్లా వ్యాప్త మాజీ సైనికుల సంక్షేమం కోసం ఆఫీసుకు స్థలాన్ని కేటాయించాలిని కోరారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నేడు కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా కార్గిల్ యుద్ధంలో అసువులు బాసిన బాపట్ల ప్రాంతంలోని చందోలుకు చెందిన అమర వీరులు హాజీ బాషా నిజాంపట్నం అర్పించే కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. అంబేద్కర్ సర్కిల్ వద్ద జరుగు కార్గిల్ విజయ్ దివస్ కార్యక్రమంలో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి, శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు ని కూడా ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్గిల్ వీరులతో పాటు బాబా సాహెబ్ అంబేద్కర్ కి మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం కి కూడా నివాళులు అర్పించుకోవటం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ చలికొండ వెంకట కృష్ణా రావు, జనరల్ సెక్రటరీ షేక్ మొహినుద్దీన్, రాష్ట్ర కమిటి గౌరవ సలహాదారులు సుంకర శేషగిరి రావు, సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గా రావు, డి వెంకటేశ్వర్లు, వల్లూరి భావన్నారాయణ, రుక్మధర రావు తదితరులు పాల్గొన్నారు.



### తొలితరం మన్యం వీరుడు, స్వాతంత్ర్య సమరయోధుడు

## కారం తమన్న దొర 145వ వర్ధంతి కార్యక్రమం

- రంపచోడవరం కేంద్రంగా తమన్న దొర పేరుతో రాష్ట్ర ప్రభుత్వం జిల్లాను ప్రకటించాలి
- చింతూరు ఆదివాసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది







**చింతూరు నవభూమి :**అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం నరసింహపురం ఆశ్రమం పాఠశాలలో తొలితరం మన్యం వీరుడు స్వాతంత్ర సమరయోధుడు కారం తమన్న దొర 145వ వర్ధంతి సభను ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జేఏసీ చింతూరు డివిజన్ కమిటీ చైర్మన్ జల్లి నరేష్, ఉద్యోగ జేఏసీ నాయకులు తిమ్మా సాయి వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముందుగా కారం తమన్న దొర చిత్రపటానికి నరసింహపురం గ్రామ పూజారి ముచ్చిక సింగయ్య పూలమాల వేసి ప్రారంభించడం జరిగింది. ఆదివాసీ సీనియర్ నాయకులు కారం రంగారావు మరియు ప్రధాన ఉపాధ్యాయులు ఉర్మ వెంకటనారాయణ మాట్లాడుతూ కారం తమ్మన్నా దొర రంపచోడవరం కేంద్రంగా అనేక ఉద్యమలు చేశారని పేర్కొన్నారు. అనంతరం ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను మాట్లాడుతూ 1857 సిపాయిలు తిరుగుబాటు కంటే ముందే రంపచోడవరం కేంద్రంగా బ్రిటిష్ వారిపై తమన్న దొర 1839 నుంచి 1848 వరకు తిరుగుబాటు జరిపారని, 1840 సంవత్సరం లో బండపల్లి కి చెందిన కోయ ముఠా దారులను 30 మంది తో బలమైన సాయుధా పోరాట కమిటీని ఏర్పాటు చేసి బ్రిటిష్ పోలీస్ లను 12 మందిని హతమార్చాడని, ఇంకో 20 మంది నీ తీవ్రగాయాలుపాలు చేశారు. అంతటి వీరుడు కారం తమ్మన్నా అని కొనియాడారు. అలాగే వారి కుటుంబలను ప్రభుత్వం ఈ ఆగస్టు15 లోపు గుర్తించాలి అలాగే రాష్ట్ర ప్రభుత్వం రంపచోడవరం కేంద్రం గా కారం తమ్మన్నా పేరు తో ప్రత్యేక జిల్లా ఏర్పాటు చెయ్యాలని, అలాగే ఏజెన్సీ ప్రాంతం లో అక్రమ కట్టడాలును వెంటనే తొలగించాలి లేదంటే మేము ప్రజా ప్రయోజన వాజ్యం న్యాయస్థానంలో పెడతామనీ అయన పేర్కొన్నారు. నేటి తరం యువత హక్కులు కావాలి అంటే బాధ్యత లు కూడా తీసుకోవాలని అన్నారు. ఈ సభ లో ఆదివాసీ ఉద్యోగ జేఏసీ నాయకులు సోడి నారాయణ, తొడం.దేశయ్య, సున్నం.వెంకటేశ్వర్లు, గొర్రె బిక్షం , కుర్సం.పకీర్ దొర, జేఏసీ నాయకులు కాకా.సీతారామయ్య, కారం చందు, ముచ్చిక బాలకృష్ణ, కొమరం భీమ్ యూత్ అధ్యక్షులు పొడియం రమేష్, ముచ్చిక వినోద్ కుమార్, కాక నాగేశ్వరావు, ఎఫ్ బి ఓ భవాని, సవలం రవి, సోడే బాబురావు, చట్టి పేసా కార్యదర్శి పొడియం రామకృష్ణ, బాబు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమల స్థాపన వల్లనే ఆర్థిక ప్రగతి సాధ్యం

- జిల్లా ఇన్చార్జి కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ





**అనంతపురం ,జూలై 25: నవభూమి బ్యూరో** జిల్లాలో విస్తృతంగా పరిశ్రమల స్థాపన జరగాలని తద్వారా ఆర్థిక ప్రగతి సాధించవచ్చునని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో 60 వ జిల్లా పరిశ్రమలు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ (డి ఐ ఏ పి సి ) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పారిశ్రామిక రంగాన్ని పటిష్టం చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ఆహ్వానించి వారికి సకాలంలో సింగల్ డెస్క్ పోర్టల్ ద్వారా అన్ని రకాల అనుమతులను అందజేసి పరిశ్రమలు ఏర్పాటు చేసే విధంగా ప్రోత్సహించాలని సూచించారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలవుతున్న పథకాల గురించి కూడా అవగాహన కల్పించాలని తెలిపారు. గత నెల లో జరిగిన సమావేశం నుంచి ప్రస్తుతం ఏక గవాక్ష విధానంలో 224ఔత్సాహికులు దరఖాస్తు చేసుకోగా 25 దరఖాస్తులను ఆమోదించారు. మిగిలిన 16 దరఖాస్తులను కూడా సత్వరమే పరిశీలించి వాటిని కూడా ఆమోదించాలని ఇన్చార్జి కలెక్టర్ ఆదేశించారు. సింగల్ విండో పోర్టల్ లోపారిశ్రామికవేత్తలు దరఖాస్తులు చేసుకున్న అనుమతులను నిర్ణిత సమయంలో ఆమోదించాలని జిల్లాలో 20 20-20 23 మరియు 20 23- 27 పాలసీలో 13 యూనిట్లకు గాను రూ. 230 లక్షల 54,540 సబ్సిడీ మంజూరుకు సమావేశంలో ఆమోదం తెలిపారు. పీఎం ఈజీపి పథకం ద్వారా లబ్ధి పొంది విజయవంతంగా నడుస్తున్న వారి విజయగాథలు క్రోడీకరించిన వాటిని జిల్లా పరిశ్రమ శాఖ అధికారి కలెక్టర్ కు అందజేయగా దీనిపై ఇన్చార్జి కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేశారు. ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ను ఉద్దేశించి మాట్లాడుతూజిల్లాలోఎంఎస్ఎంఈపార్కులో ఏర్పాటు చేయడానికిఅనువైన స్థలాలను గుర్తించాలని ఆదేశించారు. జిల్లాలో కొత్తగా ఏర్పాటు చేయబోతున్న రతన్ టాటా ఇన్నోవేషన్ హబుద్వారా యువతకు టెక్నాలజీ ట్రాన్స్ఫర్ , స్కిల్ ట్రైనింగ్ ఇచ్చే విధంగా ఉపాధి కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శ్రీనివాస్ యాదవ్, ఏడి రాజశేఖర్ రెడ్డి, వాణిజ్య శాఖ కృష్ణారెడ్డి, ఆర్టీవో వీర్రాజు, ఏపీఐఐసీ మేనేజర్ మల్లికార్జున, డిఎస్ డి ఓ ప్రతాప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### మీ ఇంట్లో మీ పిల్లలకు

## ఇలాంటి భోజనం పెడతారా?

**అనంతపురం జూలై 25 నవభూమి** పుట్టపర్తి నియోజకవర్గం లోని బుక్కపట్నం మండలం పాముదుర్తి ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం సక్రమంగా లేదని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి భోజనం మీ ఇంట్లో ఉన్న పిల్లలకు కూడా పెడతారా అని మధ్యాహ్నం భోజన ఏజెన్సీ నిర్వాహకుల పైన అక్కడున్న పాఠశాల ప్రధానోపాధ్యాయుల పై తీవ్ర ఆసహనాన్ని వ్యక్తం చేశారు. మారాల పంచాయతీలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా అక్కడికి విచ్చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కి ఆ పాఠశాల తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అక్కడే సమీపంలో ఉన్న పాముదుర్తి ప్రాథమిక ఉన్నత పాఠశాలను శుక్రవారం ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా అందించే మధ్యాహ్న భోజనం చాలా అధ్వానంగా ఉన్నట్టు విద్యార్థులు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కి ఫోన్ ద్వారా తెలియజేశారు. వెంటనే ఆ పాఠశాలను ఎమ్మెల్యే విజిట్ చేసి మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులకు అందించే అన్నం ,ఆకుకూర పప్పు చాలా నీళ్లగా ఎంతో అధ్వాన్నంగా ఉందని ఎమ్మెల్యే పల్లె సింధూర అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఇలాంటి ఆహారం పిల్లలకు ఇకపై పెట్టవద్దని ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వెంకట నరసమ్మను మధ్యాహ్న ఏజెన్సీ నిర్వాహకులు గిరిప్రసాద్ పిలిచి తీవ్రంగా మందలించారు. అన్నం, ఆకుకూర పప్పు ,కోడి గ్రుడ్డు,మజ్జిగ తో కూడిన నాణ్యమైన ఆహారాన్ని పిల్లలకు అందించాలని , ఇలా అయితే ఎలా అని ప్రశ్నించారు. మీకు చేతకాకపోతే చెప్పండి లమధ్యాహ్న ఏజెన్సీని రద్దుచేసి మరొకరికి అప్పగిస్తామని హెచ్చరించారు. విద్యార్థులకు అందించే ఆహారం సక్రమంగా ఉందా లేదా అనే విషయాన్ని కనీసం పాఠశాల హెచ్ఎం పర్యవేక్షణ చేయకపోవడాన్ని తీవ్ర ఆసహనాన్ని వ్యక్తం చేశారు. పాఠశాలలో చదివే పేద విద్యార్థులందరూ మన మన పిల్లలే కదా మన ఇంట్లో మన పిల్లలకు కూడా ఇలాంటి ఆహారం పెడుతామా అని ప్రశ్నించారు. మన ఇంట్లో మన పిల్లలకు మంచి ఆహారాన్ని ఇస్తామో అలాంటి భోజనమే పాఠశాలలో కూడా నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలకు మధ్యాహ్న ఏజెన్సీ నిర్వాహకులకు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి సూచించారు. అనంతరం 7వ తరగతి పాఠశాల విద్యార్థులకు ఇండియా భౌగోళిక పరిస్థితులపై ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేక పాఠ్యాంశాన్ని బోధించారు. ఎమ్మెల్యే బ్లాక్ బోర్డుపై జాతీయ పక్షి నెమలి బొమ్మను వేసి విద్యార్థులతో జాతీయ పక్షి నెమలి చిత్రలేకాన్ని విద్యార్థులతో వేయించారు. మీకు మంచి ఆహారాన్ని భోజనం పెడుతున్నారా? లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం విద్యార్థులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యను , పౌష్టికాహారాన్ని అందిస్తోందని విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత చదువులు అభ్యసించాలని కోరారు. విద్యార్థులకు అర్థమయ్యే విధంగా పాఠ్యాంశాలను బోధించాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఉపాధ్యాయులకు సూచించారు..



## ప్రతి రైతు పొగాకు కొనుగోలు బాధ్యత ప్రభుత్వమే తీసుకుంటుంది

### రైతులెవరు అధైర్య పడొద్దు..అండగా ఉంటాం

### కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఏలూరి







**ఇడుపులపాడు (జూలై25):** ప్రతి రైతు పొగాకు కొనుగోలు చేసే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు స్పష్టం చేశారు. ఇడుపులపాడులో ఏర్పాటు చేసిన పొగాకు కొనుగోలు కేంద్రాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతుల సంక్షేమం కోసం సీఎం చంద్రబాబు కీలక నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. “25 వేల ఎకరాల్లో సాగైన పొగాకు పూర్తిగా కొనుగోలు చేయడానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, వనరులతో కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాం. ఒక్క రైతుని కూడా నిరాశపెట్టమం,” అని భరోసా ఇచ్చారు. రాజకీయాలకు అతీతంగా కొనుగోలు కొనసాగుతుందని, పత్రికల ద్వారా తప్పుడు ప్రచారాలు చేసి రైతులను గందరగోళానికి గురిచేయొద్దని హెచ్చరించారు. “రాజకీయ స్వార్థం కోసం రెచ్చగొట్టే ప్రయత్నాలు తగవు. రైతులు అధైర్య పడకుండా సహకరించాలి,” అని సూచించారు. రాబోయే రోజుల్లో బర్లీ సాగు చేయొద్దని, కంపెనీలతో అగ్రిమెంట్ ఉన్నపుడే సాగు చేయాలని సూచించిన ఆయన, రైతుల కోసం కనీసం ఐదు పదివేలు ఖర్చు చేసి భోజన ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఇంకా కొనుగోలు జరగని ప్రాంతాల ఉత్పత్తులను సమీప కేంద్రాలకు అనుసంధానిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకటరావు, మార్క్ఫెడ్ డీఎం కరుణశ్రీ, , కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒంటరి మహిళలే టార్గెట్..ఇద్దరు చైన్ స్నాచర్స్ అరెస్టు

### డీఎస్పీ మహమ్మద్ మొయిన్





**మేదరమెట్ల, జూలై 25 (నవభూమి)** కొరిసపాడు గ్రామంలో ఈనెల 19వ తేదీన ఇద్దరు యువకులు టిఫిన్ హోటల్ నిర్వహిస్తున్న గోలి సత్యవతి ను తీవ్రంగా కొట్టి ఆమె మెడలో నుంచి బంగారుపు చైన్ ను దొంగిలించి పరారైన నేపథ్యంలో పోలీసులు వారిని శుక్రవారం అరెస్టు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో డిఎస్పి మహమ్మద్ మొయిన్ మాట్లాడుతూ నిందితులను మంగళగిరి ఫ్లైఓవర్ వద్ద అరెస్టు చేసినట్లు చెప్పారు. ముద్దాయిలు గుంటూరుకు చెందిన మేకల హరీష్, షేక్ యాసిన్ ల దగ్గర నుంచి 4,50,000 విలువ గల 58 బంగారు ఆభరణాలతో పాటు డ్యూక్ ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నట్లు డి.ఎస్.పి పేర్కొన్నారు. వీరు గతంలో వేమూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ఇంటి ముందు ముగ్గు వేస్తున్న మహిళ మెడలో నుంచి బంగారాన్ని లాక్కొని వెళ్లినట్లు తెలిపారు. ముద్దాయిలు జల్సాకు పాల్పడి దొంగతనాలు చేస్తున్నట్లు చెప్పారు. వీరిని ఇప్పుడు పట్టుకోకపోతే మేదరమెట్ల, అద్దంకి, చీరాల ప్రాంతాలలో దొంగతనాలకు రిక్కీ నిర్వహించారని తెలియజేశారు. ఒంటరి మహిళలే వీరి టార్గెట్ అని చెప్పారు. కావున ఎఫ్ జెడ్, డుక్ వంటి ద్విచక్ర వాహనాలపై వచ్చే యువకుల పట్ల మహిళలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం ముద్దాయిలను పట్టుకోవడంలో అహర్నిశలు కృషిచేసిన ఎస్ఐలు మహమ్మద్ రఫీ, సురేష్, వినోద్ మరియు కానిస్టేబుల్ సిబ్బంది లకు డిఎస్పి రివార్డులను అందజేశారు.

## పదోన్నతి పొందిన సబ్ ఇన్స్పెక్టర్‌లకు సన్మానం

**అనంతపురం జూలై 25 నవభూమి** ఈరోజు సబ్ ఇన్స్పెక్టర్లుగా ఎస్ ఐ గా పదోన్నతి పొందిన మంచికి మారుపేరు,ప్రజాసేవే పరమావిధిగా భావించే అనునిత్యం జనం మధ్య ఉండే వాల్మీకి ముద్దుబిడ్డలు జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు సాకే త్రిలోకనాథ్‌కి,మరో వాల్మీకి ఆణిముత్యం సూర్యనారాయణ కి,చిరు సత్కారం అందిస్తూ..భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో ఉండాలని పేద ప్రజలకు మరింత తోడుగా,బాసటగా నిలిచే శక్తిని ప్రసాదించాలని రాష్ట్ర బహుజన యువసేన అధ్యక్షులు చంద్ర చర్ల హరి ఆకాంక్షించారు.



నవభూమి
www.navabhoomi.in

విజయవాడ
శనివారం
26 ၊ జులై,2025

# కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న యువ పారిశ్రామికవేత్త దాసరి నారాయణ

**చీమకుర్తి, జూలై 25 (నవభూమి):** చీమకుర్తికి చెందిన యువ పారిశ్రామికవేత్త, సమాజ సేవకుడు దాసరి నారాయణ విజయవాడలోని ఆంధ్రరత్న భవన్‌లో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ప్రకాశం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ సైదా నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి స్వయంగా పార్టీ కండువా కప్పి ఆయనను పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా షర్మిల మాట్లాడుతూ, "దాసరి నారాయణ వంటి యువత కాంగ్రెస్ పార్టీలోకి రావడం గర్వకారణం. మీరు మీలాంటి యువతను సమీకరించి పార్టీ పూర్వ వైభవాన్ని తిరిగి తీసుకురావాలి" అని ఆకాంక్షించారు. దాసరి నారాయణ మాట్లాడుతూ, "ఈ దేశం, ఈ రాష్ట్రంలోని ప్రజలు అన్ని వర్గాలా సుఖంగా ఉండాలంటే కాంగ్రెస్ పార్టీ శరణ్యం. పార్టీ సిద్ధాంతాలపై నమ్మకంతో షర్మిలమ్మ నాయకత్వాన్ని బలపరిచేందుకు పార్టీలో చేరుతున్నాను. నాకు ఏ బాధ్యతలు అప్పగించినా నిబద్ధతతో పనిచేస్తాను" అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అసంఘటిత కార్మిక సంఘాల అధ్యక్షుడు (కె.కె.సి)తో పాటు, దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి కైపు వెంకట కృష్ణ రెడ్డి, మైనార్టీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ మహ్మద్ రఫీ అహ్మద్, జిల్లా పార్టీ నాయకులు ఇరిగినేని వెంకట నరసయ్య, వైఎస్‌యూఐ ఉపాధ్యక్షుడు చందు నాయక్, రఫీ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సీ, ఎస్టీల గురించి మాట్లాడితే మీ ఎమ్మెల్యే పదవి పోతుందా?



**అనంతపురం జూలై 25 నవభూమి బ్యూరో** ఎస్సీ, ఎస్టీలకు జరుగుతున్న అన్యాయాలపై మాట్లాడితే మీ ఎమ్మెల్యే పదవి పోతుందా? అని టీడీపీ ఎమ్మెల్యేలు ఎంఎస్ రాజు, బండారు శ్రావణిలను వైసీపీ నాయకులు ప్రశ్నించారు. గురువారం వైసీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాల ఆరాధ్యదైవం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లే ఎస్సీ రిజర్వేషన్‌లో ఎంఎస్ రాజు, బండారు శ్రావణిలు ఎమ్మెల్యేలు అయ్యారన్నారు. ఎస్సీల తరఫున గెలిచిన వీళ్లు ఎస్సీ, ఎస్టీలపై అత్యాచారాలు, హత్యలు, దాడులు జరుగుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. ఎంఎస్ రాజు ఒకప్పుడు కుల సంఘాల్లో నాయకుడిగా ఎదిగి పోరాటాలు చేశారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు దళిత, గిరిజనులకు అన్యాయాలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదని విమర్శించారు. శ్రీసత్యసాయి జిల్లా రామగిరి మండలం ఏడుగుర్రాలపల్లిలో దళిత మైనర్ బాలికపై సామూహిక అత్యాచారం చేశారని, అనంతపురంలో గిరిజన విద్యార్థిని తన్మయిని అత్యంత దారుణంగా హత్య చేశారన్నారు. ఈ ఘటనలపై స్పందించకపోగా దళిత, గిరిజనుల తరఫున తాము ఆందోళన చేస్తే విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. మేం తలచుకుంటే ఊర్లో తిరుగుతారా? అని సాటి ఎస్సీ, ఎస్టీలను బెదిరిస్తారా? అని ప్రశ్నించారు. స్కూల్‌కు వెళ్లాల్సిన దళిత మైనర్ బాలిక బిడ్డకు జన్మనిచ్చిందని, ఆ పాప భవిష్యత్ ఏంటో కాస్తయినా ఆలోచించారా? అని అన్నారు. అధికార పార్టీలో ఉండి బాధితులకు న్యాయం చేసే పరిస్థితిలో ఉన్నారు కాబట్టే తాము ప్రశ్నిస్తున్నట్లు చెప్పారు. మన జాతి బిడ్డ, గిరిజన బిడ్డకు న్యాయం చేయలేరా? అని అన్నారు. ఎస్సీ, ఎస్టీలతో ఓట్లు వేయించుకుని గెలిచి అగ్రవర్ణాలకు దాసోహం అయ్యారని విమర్శించారు. దళిత, గిరిజనులకు న్యాయం చేయలేని మీరు చరిత్రహీనులుగా మిగిలిపోతారన్నారు. ఘటనలు జరిగి నెలలు గడుస్తున్నా బాధిత కుటుంబాలను ఎమ్మెల్యేలు ఎంఎస్ రాజు, బండారు శ్రావణి ఎందుకు పరామర్శించలేదని ప్రశ్నించారు. ఇక శింగనమలలో శ్రావణి ఎమ్మెల్యేనా? లేక టూమన్ కమిటీలోని అగ్రవర్ణాలు ఎమ్మెల్యేలా? అని ప్రశ్నించారు. ఎస్సీ ఎమ్మెల్యే బండారు శ్రావణి చేసే అన్ని పనులకు వారు అడ్డుపడుతున్నారని, ఆమె బయట చెప్పలేకపోతున్నారన్నారు. ఆ దళిత ఎమ్మెల్యే తరఫున ఎంఎస్ రాజు ఎందుకు మాట్లాడలేకపోతున్నారని తెలిపారు. దళిత, గిరిజనుల తరఫున తాము మాట్లాడితే చర్యకు ప్రతి చర్య ఉంటుందని అంటున్నారని, దీనర్థం రక్తచరిత్ర సినిమాలోలా నరుక్కోవాలా? అని అన్నారు. మన జాతి ఆడబిడ్డకు అన్యాయం జరిగితే ఎందుకు చూస్తుండిపోతున్నారని ప్రశ్నించారు. వారి తరఫున వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ ప్రశ్నిస్తే తిరగనియ్యం అంటూ బెదిరిస్తారా? అని మండిపడ్డారు. "ఎస్సీ, ఎస్టీలకు న్యాయం చేయాలని సాకే చంద్ర కోరడం తప్పా? ఈ ఊర్లోనే పుట్టాం.. ఈ ఊర్లోనే తిరుగుతాం. ఎక్కడికి రమ్మంటే అక్కడికి వస్తాం.. హక్కుల కోసం, బాధితుల తరఫున పోరాడుతాం" అని స్పష్టం చేశారు. దళిత జాతి చరిత్రలో ఎంఎస్ రాజు హీనుడిగా మిగిలిపోతాడని తెలిపారు. తక్షణం దళిత మైనర్ బాలికకు న్యాయం చేయాలని, హత్యకు గురైన గిరిజన విద్యార్థిని తన్మయి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వంలో దళిత, గిరిజనుల మానప్రాణాలకు రక్షణలేకుండాపోయిందని మండిపడ్డారు. సమావేశంలో వైసీపీ ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు సాకే శ్రీనివాసులు, రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే చిరంజీవి, ఎస్టీ సెల్ నగర అధ్యక్షుడు గుజ్జల శివయ్య, ఎస్సీ సెల్ మాజీ నగర అధ్యక్షుడు సాకే శంకర్, యువజన విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు దాదా ఖలందర్, యువజన విభాగం నగర అధ్యక్షుడు శ్రీనివాస దత్త, నగర ఉపాధ్యక్షులు ఉదయ్, వినీత్, నగర కార్యదర్శి బెస్త వేణు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక వెనుకబాటులో ఉన్న ఎస్టీలు,విభిన్న ప్రతిభావంతులను ఆదరించాలి

**బాపట్ల – నవభూమి :** సామాజిక వెనుకబాటులో ఉన్న ఎస్టీలు,విభిన్న ప్రతిభావంతులను ఆదరించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు.ఎస్టీలు,విభిన్న ప్రతిభావంతుల ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో జరిగింది.జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితులు వినతిపత్రాల ద్వారా కలెక్టర్‌కి విన్నవించారు.తన పరిధిలోని వాటికి ఆయన తక్షణమే పరిష్కార మార్గం చూపారు.నిరాదరణకు గురైన వారి పట్ల బాధ్యతతో వ్యవహరించాలని కలెక్టర్ చెప్పారు.సమాజంలో అత్యంత వెనుకబడిన వర్గాలుగా ఉన్న ఎస్టీల హక్కులు సంరక్షించాలన్నారు.ప్రభుత్వ సేవలపై ప్రజాభిప్రాయ సేకరణలో స్పందన సంతృప్తి స్థాయిలో ఉండాలని కలెక్టర్ చెప్పారు.ప్రభుత్వ సేవలు ప్రజలకు అందించడంలో అధికారులు బాధ్యతతో వ్యవహరించాలన్నారు. ప్రభుత్వ సేవలన్నింటిపై నేరుగా ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరిస్తుందన్నారు.అధికారులు వీటిని పరిగణనలోకి తీసుకోవాలన్నారు.సూర్య ఘర్ పథకాన్ని సమర్థంగా అమలు చేయాలని అధికారులకు సూచించారు.అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ వేగంగా చేపట్టాలన్నారు.సౌర శక్తిని వినియోగించుకునేలా ప్రజలను చైతన్య పరచాలన్నారు.ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీలో మిగిలిన నగదును ప్రభుత్వానికి తక్షణమే తిరిగి చెల్లించాలని కలెక్టర్ వెంకట మురళి ఆదేశించారు.అలా చెల్లించకుండా ఉన్న వారికి తక్షణమే చార్జిమెమోలు జారీ చేయాలన్నారు. ఒకటో తేదీన ప్రారంభమయ్యే పింఛన్ పంపిణీ ప్రక్రియ సజావుగా సాగడానికి నగదు పంపిణీ సిబ్బందిని మ్యాపింగ్ చేయాలన్నారు.సచివాలయాల సిబ్బంది బదిలీల ప్రక్రియ ముగియగానే డిజిటల్,వెల్ఫేర్ అసిస్టెంట్లకు పింఛన్ పంపిణీ బాధ్యత కేటాయించాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి జిల్లా సంయుక్త కలెక్టర్ జి.గంగాధర్ గౌడ్,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# 453 మంది విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ

- ఉచితంగా 10,000 మంది విద్యార్థులకు సైకిళ్ళు
- మంత్రి గొట్టిపాటి రవికుమార్











**అద్దంకి, జూలై 25 (నవభూమి)** అద్దంకి నియోజకవర్గంలో 453 మంది పాఠశాల విద్యార్థులకు ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేశారు. ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ శుక్రవారం సంతమాగులూరు మండలంలోని కొమ్మాలపాడు, మక్కెనవారిపాలెం గ్రామాల్లోని పాఠశాలల్లో ఈ సైకిళ్లను అందజేశారు. సుమారు 10 వేల మంది విద్యార్థులకు ఈ ఏడాది డిసెంబర్ నాటికి ఉచిత సైకిళ్లు పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు.గ్రామీణ ప్రాంత విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, తక్కువ సమయంలో పాఠశాలలకు చేరుకునే విధంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామని ఆయన పేర్కొన్నారు. సీఎస్ఆర్ నిధులతో ఈ సైకిళ్లను అందించిన కార్పొరేట్ సంస్థలకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.విద్యపై కూటమి ప్రభుత్వ శ్రద్ధ పాఠశాల విద్యకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, మంచి భోజనం, బ్యాగులు, నాణ్యమైన పుస్తకాలు విద్యార్థులకు అందజేస్తున్నామని మంత్రి చెప్పారు. "తల్లికి వందనం" పథకం ద్వారా విద్యార్థుల కుటుంబాలకు నగదు సాయం అందించామన్నారు. కొమ్మాలపాడు పాఠశాలలో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు, అసంపూర్తి భవనాల పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు భరోసా – చెక్కుల పంపిణీ రైతులకు చివరి ఆయకట్టు వరకు నీరు అందించేందుకు చర్యలు తీసుకున్నామని, అవసరమైతే సొంత మిషన్లు పంపించనున్నట్టు మంత్రి స్పష్టం చేశారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా 46 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. మక్కెనవారిపాలెంలో రూ.30 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, డ్రైన్లను ప్రారంభించారు.ఈ కార్యక్రమాల్లో పలువురు కూటమి నేతలు, అధికారులు పాల్గొన్నారు.

## ప్రజల కోసం బాధ్యతాయుతంగా

# పనిచేసే ప్రభుత్వం చంద్రబాబుది

- పూలవర్షం కురిపిస్తూ ఎమ్మెల్యేకి అపూర్వ స్వాగతం
- ప్రజల అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే సింధూరరెడ్డి



**అనంతపురం జూలై25 నవభూమి** ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎంతో బాధ్యతాయుతంగా పనిచేసే సమర్థవంతమైన నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. బుక్కపట్నం మండలంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మారాల పంచాయతీలో శుక్రవారం మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే ఇంటింటి కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కి గ్రామస్తులు పూల వర్షం కురిపిస్తూ అపూర్వ స్వాగతం పలికారు. అడుగడుగునా మహిళలు మంగళ హారతులు పట్టి ఎమ్మెల్యే పల్లె సింధూర నుదుటిన తిలకం దిద్దారు. ఇంటింటి కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యేకు స్థానికంగా నెలకొన్న సమస్యలపై అర్జీల ద్వారా విన్నవించుకున్నారు. ప్రజలు ఇచ్చిన అర్జీలకు ఎంతో ఓపిగ్గా విని సమస్యపై సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి చొరవ చూపారు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి. ప్రజల సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. హంద్రీనీవా కాలువపై బ్రిడ్జ్ ఏర్పాటు చేయాలని రామస్వామి నాయక్ తాండా ,బాలే నాయక్ తండా రైతులు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి ,మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డికి విన్నవించుకున్నారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే వారికి భరోసా ఇచ్చారు. ఇంటింటి కార్యక్రమంలో భాగంగా మారాల గ్రామంలో ప్రాథమిక పాఠశాలను ఎమ్మెల్యే సందర్శించారు. పాఠశాలలో బోధిస్తున్న విద్య విధానాలను,మధ్యాహ్న భోజనం పై విద్యార్థులతో ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు పుస్తకాలు , బ్యాగులు ,కూర్చునే బెంచీలు ,త్రాగునీరు మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తోందని ప్రతి ఒక్కరు బాగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రస్తుతం మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు సన్న బియ్యం తో ఎంతో నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చర్యలు తీసుకున్నారని విద్యార్థులకు వెల్లడించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువే విద్యార్థులకు



రుచికరమైన పౌష్టికాహారం తో పాటు నాణ్యమైన విద్యను అందించాలని ప్రధాన ఉపాధ్యాయులకు మధ్యాహ్న ఏజెన్సీ నిర్వాహకులకు ఎమ్మెల్యే ప్రత్యేకంగా సూచించారు. అనంతరం నాలుగు,ఐదవ తరగతి విద్యార్థులకు సైన్స్ పాఠ్యాంశంలో ఉన్న కిరణజన్య సంయోగ క్రియ పాఠాన్ని బోధించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు ,ప్రభుత్వ అధికారులు, మండల టిడిపి మండల కన్వీనర్ మల్ రెడ్డి ,టీడీపీ సీనియర్ నాయకులు పిఎసిఎస్ అధ్యక్షులు అప్ప స్వామి నాయుడు , గూనిపల్లి సహకార సొసైటీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి ,గంగాధర్ యాదవ్ , మారాల చెరువు సంఘం అధ్యక్షులు నాగరాజు డీలర్ డీలర్ చంద్ర ,ఓబులేసు దుర్గమప్ప,తిప్పయ్య ఆంజనేయులు, కిష్టప్ప ,రామానాయుడు, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ ఐదేళ్ల పాలనలో ఏపీ సర్వనాశనం



**పర్చూరు, జూలై 25 (నవభూమి)** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో ఆంధ్రప్రదేశ్ తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి దిగజారిందని, సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం మళ్లీ అభివృద్ధి మార్గంలోకి ప్రవేశించిందని ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు వ్యాఖ్యానించారు.పర్చూరు మండలంలోని పర్చూరు, నాగులపాలెం గ్రామాల్లో శుక్రవారం పర్యటించిన వారు పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. పర్చూరులో కోటి రూపాయలతో నిర్మించిన సిసి రోడ్లను, నాగులపాలెం గ్రామంలో రూ.60 లక్షల వ్యయంతో చేపట్టిన రోడ్లను మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా పర్చూరు మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వారు ప్రసంగించారు. నాలుగు కోట్ల రూపాయల శ్రీనిధి చెక్కులు డ్వాక్రా మహిళలకి పంపిణీ చేయగా, 145 మంది పేదలకు రూ.85 లక్షల సీఎం సహాయనిధి అందించారు. అలాగే, దివ్యాంగులకు ఎలక్ట్రికల్ ట్రై సైకిళ్లు, వినికిడి యంత్రాలు కూడా పంపిణీ చేశారు.అగ్రికల్చర్ డ్రోన్‌ను ప్రారంభించిన మంత్రి మాట్లాడుతూ, జగన్ ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని ఊబిలోకి నెట్టిందని ఆరోపించారు. రాష్ట్రానికి అప్పులివ్వకూడదంటూ వైసీపీ నేతలు బ్యాంకులకు 200 ఈమెయిల్లు పంపారని విమర్శించారు. ఇది రాష్ట్రాభివృద్ధికి వ్యతిరేకంగా చేసిన కుట్ర అని పేర్కొన్నారు.ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మాట్లాడుతూ, జగన్ పాలనలో వ్యవస్థలన్నీ భ్రష్టుపట్టాయని, కూటమి ప్రభుత్వం ఏడాది వ్యవధిలో ప్రజల సంక్షేమానికి నిబద్ధంగా పనిచేస్తోందని అన్నారు. చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో అగ్రగామిగా నిలుస్తుందని, మంత్రి పయ్యావుల తన అనుభవంతో ఆర్థిక పునర్నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.పర్యటనలో భాగంగా మంత్రి, ఎమ్మెల్యేలు పొగాకు మార్కెట్‌ను సందర్శించి కొనుగోలు తీరుపై బయ్యర్లతో, రైతులతో చర్చించారు. చివరి రైతు ఆకుపై వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గుంజి వెంకటరావు, వైస్ చైర్మన్ శంకర శెట్టి చిరంజీవి,మండల పార్టీ అధ్యక్షులు షేక్ శంషుద్దీన్, నాయుడు హనుమంతరావు, తిరుమల శెట్టి శ్రీహరి, పొద వీరయ్య, నల్లపనేని రంగయ్య చౌదరి, తాటి నాగేశ్వరరావు ఆర్డిఓ గ్లోరియా, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లవన్న,కూటమి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో ఏపీఎస్ఆర్టీసీ అభివృద్ధి కృషి: మంత్రి రాంప్రసాద్‌రెడ్డి



**బాపట్ల – నవభూమి :** రాష్ట్రంలో ఏపీఎస్ఆర్టీసీ ని అభివృద్ధి చేయడానికి తగు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర రవాణా, క్రీడలశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. బాపట్ల ఏపీఎస్ఆర్టీసీ బస్ డిపోను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో కార్మికులు ఎక్కువ సంఖ్యలో ఉన్న అతిపెద్ద సంస్థ ఏపీఎస్ఆర్టీసీ సంస్థ అని ఆయన అన్నారు.రాష్ట్రంలో ఏపీఎస్ఆర్టీసీ కార్మికుల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రంలో ఏపీఎస్ఆర్టీసీ సంస్థను అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చర్యలు చేపట్టారనన్నారు. రాష్ట్రంలో త్వరలో 3 వేల ఎలక్ట్రిక్ బస్సులను నడుపుతామని ఆర్టీసీ సంస్థకు పూర్వ వైభవం తీసుకురావడానికి చర్యలు తీసుకుంటామన్నారు. బాపట్ల బస్టాండ్ ను మోడల్ బస్టాండ్ గా తయారు చేయడానికి చర్యలు తీసుకుంటామని బస్టాండ్ లో టాయిలెట్ కాంప్లెక్స్ ను నిర్మించడానికి అలాగే సిమెంట్ రహదారులను ఏర్పాటు చేస్తామన్నారు. బాపట్ల డిపోకు త్వరలో కొత్త బస్సులను కేటాయిస్తామని బాపట్ల నుంచి తిరుపతి, శ్రీశైలం బెంగళూరు ప్రాంతాలకు ప్రత్యేక బస్ సర్వీసులను ఏర్పాటు చేస్తామన్నారు. ఆర్టీసీ కార్మికులకు నైట్ ఎలవేన్స్ రూ.20 రూపాయల నుంచి రూ. 130 రూపాయలకు పెంచామని ఆర్టీసీ కార్గో సేవలను ఇంటింటికీ డెలివరీ చేసే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు. బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ బాపట్ల జిల్లా కేంద్రం దైవ దర్శనీయ ప్రాంతాలకు బస్సు సౌకర్యాలను ఏర్పాటు చేయాలని కోరారు. బాపట్ల సూర్యలంక తీరంకు ప్రతి శని, ఆదివారం పర్యాటకులు ఎక్కువ సంఖ్యలో వస్తున్నందు న వారి సౌకర్యం కోసం బాపట్ల పట్టణం నుంచి సూర్యలంక తీరం వరకు బస్సు సౌకర్యాము ఏర్పాటు చేయాలని బాపట్ల డిపోలో టాయిలెట్ కాంప్లెక్స్ లో ఏర్పాటు చేయాలని మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు.జిల్లా కేంద్రంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు మంజూరు చేయాలన్నారు. బాపట్ల డిపోలో ఉత్తమ సేవలందించిన 7 గురు సిబ్బందికి మంత్రి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు,జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, ఏపీఎస్ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నాగేంద్రప్రసాద్, జిల్లా ప్రజా రవాణా రవాణా అధికారిణి డి. సామ్రాజ్యం, బాపట్ల డిపో మేనేజర్ పి.శ్రీమన్నా రాయణ, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, తహసీల్దార్ సలీమా తదితరులు పాల్గొన్నారు.

# అమలాపురం ఆర్‌టిసి డిపో అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి: ఎమ్మెల్యే ఆనందరావు



**అమలాపురం. జూలై 25.(నవభూమి ప్రతినిధి)** అంబేద్కర్ కోనసీమ జిల్లాకు ప్రధాన కేంద్రమైన అమలాపురం ఆర్ టిసి డిపోను అభివృద్ధి చేయవలసివుందని అమలాపురం ఎమ్మెల్యే అయితాబయత్తుల ఆనందరావు ఆర్ టి సి చైర్మన్ కొనకళ్ల నారాయణరావు నుకలిసి జిల్లా పరిస్థితి ని వివరించారు. చైర్మెన్ చాంబర్ లో శుక్రవారం కలసి శుభాకాంక్షలు తెలిపి సత్కరించారు. అమలాపురం పర్యటించవలసిందిగా ఆహ్వానించారు. ఆయనతో పాటు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కోనసీమ జిల్లా అమ్ముడా చైర్మెన్ అల్లాడ సోంబాబు. బొర్రా ఈశ్వరరావు. దంతులూరి వాసురాజు. పొలమూరి ధర్మపాల్ పాల్గొన్నారు.

# తుపాను హెచ్చరికల నేపథ్యంలో విపత్తును ఎదుర్కోవడానికి సంసిద్ధంగా ఉండాలి



**బాపట్ల – నవభూమి :** వర్షాకాలంలో తుపాను హెచ్చరికల నేపథ్యంలో విపత్తును ఎదుర్కోవడానికి అధికారులు సంసిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు.విపత్తు నిర్వహణ,నిర్మూలన ప్రణాళికపై జిల్లా,మండల స్థాయి అధికారులతో శుక్రవారం అయినా సమావేశం నిర్వహించారు. ఎగువ ప్రాంతాలలో అధికంగా వర్షాలు కురుస్తున్నందున కృష్ణానది వరద విపత్తును దృష్టిలో ఉంచుకోవాలని కలెక్టర్ చెప్పారు. ప్రాణ,ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.విపత్తును ఎదుర్కోవడానికి ముందస్తుగా ప్రణాళిక రూపొందించాలన్నారు.జిల్లాకు తుపాను, అధిక వర్షాలు,వరద విపత్తు నష్టాన్ని తెచ్చే అవకాశం ఉందన్నారు.ప్రస్తుతం ఆలమట్టి,శ్రీశైలం, నాగార్జున సాగర్,కృష్ణ బ్యారేజి 90శాతం నిండుగా ఉండడంతో ఎగువ నుంచి వరదా వచ్చే అవకాశం ఉన్నందున ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.కృష్ణానది కరకట్టపై నివాసముంటున్న గృహాల సర్వే చేయాలన్నారు.కరకట్టకు గండ్లు పడకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు.ఇసుక,కంకర బస్తాలు సిద్ధం చేసుకుని కట్టను బలోపేతం చేయాలన్నారు.మూడు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.తీర ప్రాంత మండలాలలో గుడిసెలు,సిమెంటు రేకుల ఇళ్లను ముందస్తుగా గుర్తించాలని కలెక్టర్ చెప్పారు.తీరానికి పది కిలోమీటర్ల మేర తుపాను ప్రభావం చూపే అవకాశం ఉందన్నారు.గర్భిణీలు,వృద్ధులు,మంచం పట్టిన వారు,దీర్ఘకాల వ్యాధిగ్రస్తులు,చిన్నారులను గుర్తించి వివరాలు సిద్ధంగా ఉంచాలన్నారు.పునరావాస కేంద్రాల ఏర్పాటు, గ్యాస్ సిలిండర్,డీజిల్, కిరోసిన్,జనరేటర్లు,చెట్లు తొలగించడానికి యంత్రాలు,తదితరరమైన యంత్రాలు సిద్ధంగా ఉంచుకోవాలన్నారు.కంట్రోల్ రూమ్ ఏర్పాటు, విద్యుత్ స్తంభాల పునరుద్ధరణకు మందస్తు ప్రణాళికతో చర్యలు తీసుకోవాలన్నారు.అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయడానికి సిద్ధంగా ఉండాలని ఆయన పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో జిల్లా ఇన్చార్జి సంయుక్త కలెక్టర్,డిఆర్ఓ జి.గంగాధర్ గౌడ్,ఆర్డిఓలు,జిల్లా అధికారులు,వీక్షణ సమావేశం ద్వారా మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# కృష్ణా బోర్డు తీరుతో ఉభయ రాష్ట్రాల నడుమ చిచ్చు



**అమరావతి-నవభూమి:** ఈ నీటి సంవత్సరంలో కృష్ణా జలాల పంపిణీపై అధికారిక నిర్ణయం తీసుకోకుండా కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) అలసత్వం ప్రదర్శించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దాదాపుగా రెండు నెలలుగా బోర్డు సమావేశమే కాలేదు. కేఆర్ఎంబీ చైర్మన్ అతుల్ జైన్ కేంద్ర జల సంఘం చైర్మన్‌గా నియమితులయ్యారు. బోర్డు బాధ్యతలను అదనంగా చూస్తున్నారు. కేఆర్ఎంబీకి శాశ్వత చైర్మన్‌ను ఇంకా నియమించలేదు. దీంతో నిర్ణయాలు దాదాపు నిలిచిపోయాయి. ఈ ఏడాది జూన్ 1నుంచి 2025-26 కొత్త నీటి సంవత్సరం మొదలైంది. కృష్ణా జలాలను రెండు రాష్ట్రాలకూ కేటాయించాల్సి ఉంది. రెండు నెలలు కావస్తున్నా ఇప్పటి దాకా నీటి కేటాయింపులపై బోర్డు సమావేశాన్నే ఏర్పాటు చేయలేదు. మహారాష్ట్ర, కర్ణాటకల్లో భారీవర్షాలతో వరద తరలివస్తోంది. శ్రీశైలం డ్యాం గరిష్ఠ స్థాయికి చేరుకుంది. రెండు రాష్ట్రాలూ జోరుగా విద్యుదుత్పత్తి చేస్తూ సాగర్‌కు నీటిని విడుదల చేస్తున్నాయి. ఇప్పటికే రెండుసార్లు శ్రీశైలం గేట్లెత్తి నీటిని దిగువకు వదిలారు. సాగర్ నుంచి కూడా దిగువకు నీటిని వదులుతున్నారు. వీటిని వినియోగించడానికి రాష్ట్రం సిద్ధం కావడంతో.. ఏపీ జలదోపిడీకి పాల్పడుతోందని తెలంగాణ విమర్శలు ప్రారంభించింది. ఏపీ మాత్రం సంయమనం పాటిస్తోంది. జూన్ మూడోవారంలో నీటి కేటాయింపులపై రెండు రాష్ట్రాలతోనూ సమావేశం కావలసిన బోర్డు.. ఆ దిశగా చర్యలు చేపట్టకపోవడంతో రెండు రాష్ట్రాల మధ్య చిచ్చుకు కారణమవుతోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## వర్షాకాలంలో తాగునీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి

**బాపట్ల - నవభూమి :** వర్షాకాలంలో తాగునీరు కలుషితం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జె.వెంకట మురళి ఆదేశించారు. కచ్చితంగా క్లోరినేషన్ నిరంతర జరగాలన్నారు.ఎప్పటికప్పుడు తాగునీటి పరీక్షలు చేయాలన్నారు.గృహాల మధ్య నీటి నిల్వలో లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో తాగునీటి సరఫరాలో పరిశుభ్రత పాటించాలన్నారు.ఫిల్టర్ బెడ్లు,ట్యాంకులు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు.తాగు నీటి కలుషితంతో వ్యాధులు ప్రబలకుండా చూడాలన్నారు.ఫ్రైడే డ్రై డేగా పాటించాలన్నారు.ప్రజలలో అవగాహన కల్పించాలని సూచించారు.క్షయ వ్యాధి పూర్తిస్థాయి నిర్మూలనకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.జిల్లాలో వ్యాధిగ్రస్తులుగా ఉన్న 700 మందికి నెలరోజుల పాటు ఉచితంగా పౌష్టికాహార పదార్థాలు పంపిణీ చేస్తున్నామన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఇన్చార్జి సంయుక్త కలెక్టర్, డిఆర్ఓ జి.గంగాధర్ గౌడ్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ విజయమ్మ,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా సీనియర్ జర్నలిస్ట్ బాల జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన ప్రజా ప్రతినిధులు, జర్నలిస్టులు ఉద్యోగస్తులు, సిమెంట్ డీలర్స్





**అనంతపురం జూలై 25 నవభూమి బ్యూరో :** సీనియర్ జర్నలిస్ట్ నవభూమి బ్యూరో ఇన్చార్జి సి. బాలమురళీధర్ జన్మదిన వేడుకలు అనంతపురం నగరంలో పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. తొలుత నగరంలోని అశోక్ నగర్ లో సిమెంట్ డీలర్స్ సుధాకర్ గౌడ్, సోమశేఖర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, మెడికల్ షాప్ ఓనర్ బోయ రత్నం,సాఫ్ట్వేర్ ఇంజనీర్ శివశంకర్ రెడ్డి రియల్ ఎస్టేట్ వ్యాపారి నాగేందర్ రెడ్డి, అడిక్ట్ కేఫ్ ఓనర్ కమల్ ఆధ్వర్యంలో బాల బర్త్ డే సందర్భంగా కేకును కట్ చేసి అందరికీ అందజేశారు. తర్వాత అనంతపురం నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో క్యాంటీన్లో బాల బర్త్డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. క్యాంటీన్ ఓనర్ రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో బాల బర్త్డే అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ ఉద్యోగులు, జర్నలిస్టులు, రాజకీయ నాయకులు అందరూ కలిసి బాలమురళీధర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. బాల కేకును కట్ చేసి అందరికీ అందించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ జర్నలిస్టులు భుజంగరావు, సామాజిక కార్యకర్త శక్తి పర్యావరణ గ్రామీణ సంస్థ అధ్యక్షులు బీవీ రెడ్డి, సిమెంటు డీలర్లు సుధాకర్ గౌడ్, సోమశేఖర్ రెడ్డి, జర్నలిస్టులు ప్రసాదు, రామకృష్ణ తదితరులు బాలాకు జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు. ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, స్నేహితులు, జర్నలిస్టులు, పలువురు ఉద్యోగస్తులు బాల మురళీధర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే కోర్టు రోడ్డులో బహుజన యువసేన అధ్యక్షులు చంద్ర చర్ల హరి ఆధ్వర్యంలో బాల బర్త్డే ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా కేకును కట్ చేసి అందరికీ అందజేశారు.

## పేద కుటుంబాల సాధికారతే కూటమి ప్రభుత్వ లక్ష్యం

**అనంతపురం జూలై 25 నవభూమి** పేద కుటుంబాలను ఉన్నత స్థానానికి తీసుకురావడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. శుక్రవారం అమరావతిలోని రాష్ట్ర సచివాలయం నుంచి పీ4 కార్యక్రమంపై జిల్లా కలెక్టర్లు, ఎమ్మెల్యేలతో నిర్వహించిన జూమ్ వీడియో కాన్ఫరెన్స్ లో ఆయన పాల్గొన్నారు. అనంతపురం నగరపాలక సంస్థ కార్యాలయం నుంచి కమిషనర్ బాలస్వామి, అడిషనల్ కమీషనర్ పావని, తహసిల్దార్ హరి కుమార్, ఎంపీడీవో దివాకర్, ఎస్ఈ చంద్రశేఖర్, పీ-4 సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పీ-4 లోగోను ఆవిష్కరించి ఎమ్మెల్యేలకు అధికారులకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని తీసుకున్నారని..దీనిని విజయవంతం చేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. అనంతపురం నగరంలో చదువుకుని ఎంతోమంది దేశ, విదేశాల్లో ఉన్నత స్థాయిలో స్థిరపడ్డారన్నారు. అలాంటివారిని ఇందులో మార్గదర్శిగా ఉండేలాగా చూడాలన్నారు. స్థానికంగా ఉన్న పారిశ్రామికవేత్తలు, వ్యాపారులు, ఇతర కార్పొరేట్ సంస్థల వారిని కూడా పేద కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలన్నారు. అనంతపురం జిల్లా వంటి వెనకబడిన ప్రాంతంలో పేద కుటుంబాలు ఎక్కువగా ఉన్నాయని.. ఈ కార్యక్రమం ద్వారా చాలామందికి మేలు జరిగే అవకాశం ఉందని అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తన సొంత నియోజకవర్గం కుప్పంలో 250 కుటుంబాలను దత్తత తీసుకొని స్ఫూర్తిగా నిలిచారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు.



## జీరో పేదరికమే పి4. లక్ష్యం కలెక్టర్ మహేష్ కుమార్



**అమలాపురం. జూలై 25. (నవభూమి ప్రతినిధి)** జీరో పేదరికమే లక్ష్యంగా పి 4 రీవాల్యుడేషన్ గ్రామ సభలు రెండు రోజుల్లో సర్వే పూర్తి చేసి, అర్హులను వారి అవసరాల డేటా ప్రక్రియ ఆన్లైన్లో ఈ నెలాఖరు నాటికి అప్లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మండల మున్సిపల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక . కలెక్టర్ కార్యాలయం నందు జిల్లా, డివిజన్, మండల స్థాయిలో ఎంపీడీవో, 4 మున్సిపల్ కమిషనర్లు వీడియో కాన్ఫ రెన్స్ నిర్వహించి పి4 రీవాల్యుడేషన్ గ్రామసభలు ద్వారా బంగారు కుటుం బాల అవసరాలు గుర్తింపు, ముఖ్యమైన కార్యనిర్వహణ సూచికలు ( కేపిఐ) నిర్వహణ ఎలక్ట్రానిక్ ట్రాకింగ్ పెర్ఫార్మెన్స్ సిస్టం (ఈటీపీఎస్)నందు వివరాలు నమోదు అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సుపరి పాలన అందించే దిశగా అధునా తన సాంకేతికతను పరిపాలన విధానంలో జోడిస్తూ విధివిధా నాలను రూపొందించిందన్నారు ఆమేరకు ప్రతి అధికారి కె పి ఐ, ఈ టి పి ఎస్, స్వర్ణాంధ్ర పోర్టల్ నందు నిర్దేశిత డేటాను అప్లోడ్ చేయాలని తదనుగుణంగా డేటాను ప్రాసెస్ చేసి ఇస్తుం దన్నారు. జిల్లా వ్యాప్తంగా 65, వేల మంది బంగారు కుటుం బాలు ఉన్నాయని గ్రామసభల ద్వారా అర్హత కలిగిన వారిని గుర్తించి వారి యొక్క అవస రాలను తెలుసుకొని పోర్టల్ నందు అప్లోడ్ చేయాలన్నారు ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు రోజులో ఒక గ్రామ సభను సందర్శించి ప్రక్రియను పరిశీలించాలని సూచించారు. గత రెండు నెలల క్రితం చేసిన సర్వే డేటాను డౌన్లోడ్ చేసుకుని వారిలో వివిధ కారణాలవల్ల మరణించిన, అనర్హులను అంగీకారం లేని వారిని గు ర్తించి తొలగిస్తూ అర్హులకు న్యాయం చేకూర్చాలన్నారు సచివాలయ సిబ్బందికి పోర్టల్ ద్వారా బంగారు కుటుంబాల అవసరాలు డేటా ఎంట్రీ విధివిధానాలపై ఎంపీడీవోలు అవగాహన పెంపొందించి ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ ఆన్లైన్ పోర్టల్లో అప్లోడింగ్ విధానం పై అవగాహనను పెంపొందించారు. ముఖ్య మైన కార్య నిర్వహణ సూచికలు కార్యాలయ పని తీరును కొలిచేందుకు ఉపయో గించే గణాంకాల సూచిక అనీ, లక్ష్యాలను చేరుకున్న స్థాయిని నిర్ధారించేందుకు వినియోగిం చడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టీ నిశాంతి, డిఆర్ఓ రాజ కుమారి ఏవో కాశీ విశ్వేశ్వర రావు డి ఎం అండ్ హెచ్ ఓ దుర్గారావు దొర తదితరులు పాల్గొ న్నారు

### ముగ్గురు యువకుల ప్రాణాలు కాపాడిన

# చీరాల రూరల్ పోలీసులు





**బాపట్ల - నవభూమి:** బాపట్ల జిల్లాలోని వాడరేవు, రామాపురం బీచ్ లకు యాత్రికులు ఎక్కువ సంఖ్యలో వస్తుండడంతో యాత్రికుల రక్షణ కొరకు పటిష్ట భద్రత చర్యలు తీసుకున్నామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం వాడరేవు సముద్ర తీరంలో ముగ్గురు యువకులు అలల తాకిడికి సముద్రంలో కొట్టుకుపోతుండగా డ్రోన్ సహాయంతో వారిని గుర్తించిన చీరాల రూరల్ ఎస్.ఐ చంద్రశేఖర్ వెంటనే ఆ ప్రదేశంలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందిని, గజ ఈతగాళ్ళను అప్రమత్తం చేసి యువకుల ప్రాణాలను కాపాడారు.వివరాలలోకి వెళితే జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు చీరాల డిఎస్పీ మోయిన్ సూచనల మేరకు యాత్రికుల భద్రత నిమిత్తము స్థానిక పోలీసులు, గజ ఈతగాళ్ళను వాడరేవు, రామాపురం సముద్రతీరాల వెంబడి పోలీస్ అధికారులు నియమించారు. శుక్రవారం మార్టూరు మండలం కోలలపూడి గ్రామంలో అంకాలమ్మ తల్లి కొలుపుల సందర్భంగా గ్రామానికి చెందిన సుమారు 1000 మంది యాత్రికులు వాడరేవు సముద్ర తీరంలో స్నానాలు ఆచరించడానికి వచ్చారు. వారిలో ముగ్గురు యువకులు సముద్రంలో ఎక్కువ లోతుకు వెళ్లి మునుగుతుండడంతో ఒక్కసారిగా వచ్చిన అలల తాకిడికి యువకులు సముద్రంలోకి కొట్టుకుపోతుండగా డ్రోన్ సహాయంతో యువకులను గుర్తించిన చీరాల రూరల్ ఎస్సై చంద్రశేఖర్ వెంటనే విధులలో ఉన్న పోలీస్ సిబ్బందిని, గజ ఈతగాళ్లను అప్రమత్తం చెయ్యడంతో వారు వేగంగా స్పందించి తమ ప్రాణాలు సైతం లెక్కచేయకుండా సముద్రంలోకి ఈదుకుంటూ వెళ్లి కొట్టుకుపోతున్న ముగ్గురు యువకులను కాపాడి ఒడ్డుకు తీసుకొని వచ్చారు. ఈపురుపాలెం ఎస్సై యువకులకు కౌన్సెలింగ్ నిర్వహించి వారితో పాటు వచ్చిన గ్రామస్తులకు క్షేమంగా అప్పగించారు. పోలీసులు శరవేగంగా స్పందించి ముగ్గురు యువకుల ప్రాణాలను కాపాడిన తీరు పట్ల యాత్రికులు హర్షం వ్యక్తం చేశారు. యాత్రికుల రక్షణ కోసం సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి చీరాల రూరల్ ఎస్.ఐ చంద్రశేఖర్ లకు కృతజ్ఞతలు తెలిపారు.తమ ప్రాణాలు సైతం లెక్క చెయ్యకుండా శరవేగంగా స్పందించి సముద్రంలోకి దూకి ఆపదలో ఉన్న ముగ్గురు యువకుల ప్రాణాలను రక్షించిన పోలీస్ సిబ్బందిని, గజఈతగాళ్లను, సముద్ర తీరంలో డ్రోన్ లతో పటిష్ట నిఘా ఉంచిన రూరల్ ఎస్.ఐని జిల్లా ఎస్పీ అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బాపట్ల జిల్లాలోని చీరాల వాడరేవు, రామాపురం సముద్రతీరాలకు వచ్చే యాత్రికులకు రక్షణ కొరకు పటిష్ట చర్యలు తీసుకున్నామన్నారు. గతంతో పోలిస్తే మెరుగైన భద్రత చర్యలు తీసుకున్నామన్నారు. ఎక్కువ సంఖ్యలో పోలీస్ సిబ్బంది, గజ ఈతగాళ్లను సముద్రతీరం వెంబడ నియమించడం జరిగిందన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకొని డ్రోన్ లతో నిఘా ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షిస్తున్నామన్నారు. ఎక్కువ లోతుకు వెళ్ళే యాత్రికులను హెచ్చరించడానికి పబ్లిక్ అడ్రసింగ్ సిస్టమ్ ఏర్పాటు చేశామన్నారు. యువత పోలీస్ వారి హెచ్చరికలు, సూచనలను పెడచెవిన పెట్టి ప్రమాదాలను కొనితెచ్చుకుంటున్నారన్నారు. పోలీస్ శాఖ యాత్రికుల భద్రత, రక్షణ కొరకు పలు సూచనలు, నిబంధనలు చెయ్యడం జరుగుతుందని ప్రజలు గ్రహించాలన్నారు. వాటిని తప్పనిసరిగా యాత్రికులు పాటించాలన్నారు. మద్యం సేవించి సముద్రంలోకి దిగినా, పోలీస్ హెచ్చరికలను ఆచరించకపోయిన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

# ఉత్సాహంగా ఖరీఫ్

**చోడవరం, - నవభూమి:** ఖరీఫ్ సీజన్‌లో పంటల సాగుకు సానుకూల వాతావరణం ఏర్పడడంతో అన్నదాతలు ఆనందం చెందుతున్నారు. వరి నాట్లు వేసే సమయం దగ్గర పడుతున్న తరుణంలో ఉపరితల ద్రోణి, బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావాలతో కొద్ది రోజుల నుంచి ఆశాజనకంగా వర్షాలు కురుస్తున్నాయి. ముందుగా ఆకుమడులు పోసిన పొలాల్లో వరి నారు అందుబాటులోకి రావడంతో నాట్లు వేసేందుకు దమ్ము పనులు చేస్తున్నారు. రిజర్వాయర్ల నుంచి నీటిని విడుదల చేసిన వెంటనే నాట్లు వేయడానికి సన్నద్ధం అవుతున్నారు.ఈ ఏడాది మే నెలలో సాధారణానికి మించి వర్షాలు పడడంతో జలాశయాల్లోకి, చెరువుల్లోకిఇ బాగానే నీరు చేరింది. జూన్‌లో సాధారణ వర్షం పడడంతో రైతులు ఖరీఫ్ పంటల సాగుకు పొలాలను సిద్ధం చేసుకున్నారు. మెట్ట భూముల్లో అపరాలు, చిరుధాన్యాలు, నూనె గింజలపంటలు వేసుకున్నారు. పల్లం (మాగాణి) భూముల్లో వరినాట్లు వేసే సమయాలకు అనుగుణంగా జూన్ నెలాఖరు నుంచి ఈ నెల రెండో వారం వరకు వరి నారుమడుల్లో విత్తనాలు చల్లారు. వరి నాట్లకు అనువైన పరిస్థితులు నెలకొనడంతో ముందుగా ఆకుమడులు వేసిన అన్నదాతలు దమ్ముల్లో నిమగ్నమయ్యారు. వాస్తవానికి ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో వర్షాలు సకాలంలోనే పడినప్పటికీ, ఆకుమడులు వేసిన తరువాత, వారం రోజుల క్రితం వరకు తీవ్రమైన ఎండలతో వర్షాభావ ఛాయలు కనిపించడంతో రైతులు ఆందోళనకు గురయ్యారు. ఇటువంటి తరుణంలో ఊపరితల ఆవర్తనం, అల్పపీడనం ఏర్పడి వర్షాలు పడుతుండడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు. వర్షాలు ఆశాజనంగా కురుస్తుండడంతో జలాశయాల్లోకి సమృద్ధిగా నీరు చేరుతున్నది. పంట పొలాలు వర్షం నీటికళతో కళకళలాడుతున్నాయి. ఈ వారంలో పెద్దేరు, రైవాడ, కోనాం రిజర్వాయర్ల నుంచి కాలువలకు నీటిని విడుదల చేయనుండడంతో వరినాట్లు వేయడానికి దమ్ముపనులు మొదలుపెట్టారు.గత ఏడాది ఎల్‌నినో కాణంగా వర్షాభావ పరిస్థితులు నెలకొని వరినాట్లు ఆలస్యం అయ్యాయి. వ్యవసాయ శాఖ గణాంకాల ప్రకారం 53,121 హెక్టార్లలో వరినాట్లు వేశారు. ఈ ఏడాది మే నెల నుంచే వాతావరణం అనుకూలంగా వుండడంతో గత ఏడాది కన్నా ఎక్కువ విస్తీర్ణంలో వరి సాగు అవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇప్పటికే వేసిన మొక్కజొన్న, రాగి, సజ్జ, వేరుశనగ, నువ్వు, తదితర పంటలు ఆశాజనంగా వున్నాయని రైతులు చెబుతున్నారు.

# పెండింగ్ సమస్యలకు మోక్షం

**అనకాపల్లి, - నవభూమి:** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధ్యక్షతన గురువారం ఏపీ సచివాలయంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాల అమలుకు మంత్రి మండలి ఆమోదం తెలిపింది. అనకాపల్లి మండలం సుందరయ్యపేట రెవెన్యూ సీతానగరం, అచ్చెయ్యపేట గ్రామాల పరిధిలో సర్వే నంబరు 511-2లో పది ఎకరాల ప్రభుత్వ భూమిని కేంద్రీయ విద్యాలయం (కేవీ) ఏర్పాటు కోసం కేంద్రీయ విద్యాలయ సంఘటన్ (సికింద్రాబాద్)కు అప్పగించడానికి ఆమోదం తెలిపింది. టీడీపీ గతంలో అధికారంలో వున్నప్పుడు (2014-19) కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు సుందరయ్యపేట, అచ్చెయ్యపేట గ్రామాల సరిహద్దుల్లో 10 ఎకరాలను అప్పటి ప్రభుత్వం కేటాయించింది. తరువాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం... కేంద్రీయ విద్యాలయం భవన నిర్మాణాల కోసం భూమిని అప్పగించలేదు. గత ఏడాది కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత స్థానిక ఎంపీ సీఎం రమేశ్, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ కేంద్రీయ విదాలయానికి స్థలాన్ని కేటాయించాలని పలుమార్లు కోరడంతో ప్రభుత్వం స్పందించింది. జిల్లా రెవెన్యూ అధికారులు చేసిన ప్రతిపాదన మేరకు కేంద్రీయ విద్యాలయానికి భూమి అప్పగిస్తూ ఈ మేరకు మంత్రివర్గం నిర్ణయం తీసుకుంది. దీంతో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు మార్గం సుగమం అయ్యింది.తాండవ అభివృద్ధి పనుల కాంట్రాక్టు ముగింపు సుమారు పదేళ్లపాటు సా..గిన తాండవ రిజర్వాయర్ .అభివృద్ధి, ఆధునికీకరణ పనుల కాంట్రాక్టును ముందస్తుగా ముగిస్తూ రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. తాండవ రిజర్వాయర్ కాలువల ఆధునికీకరణ కోసం 2007లో అప్పటి ప్రభుత్వం టెండర్లు పిలవగా.. మెసర్స్ మ్యాక్స్ ఇన్‌ఫ్రా లిమిటెడ్ సంస్థ.

## వాహనదారులు సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలి

### ఎస్సై విజయ్ కుమార్



**బాపట్ల - నవభూమి :** పట్టణంలోని గడియార స్తంభం సమీపంలో వాహనాలను ఎస్సై విజయ్ కుమార్ శుక్రవారం సాయంత్రం తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా ఎస్సై విజయ్ కుమార్ మాట్లాడుతూ వాహనదారులు సరైన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు. మైనర్లకు వాహనాలను తల్లిదండ్రులు ఇవ్వవద్దని,ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి అన్నారు. అలాగే సరైన పత్రాలు లేని వాహనాలను, నంబర్ ప్లేట్లు లేకుండా రోడ్డు పై నడిపిస్తే సీజ్ చేస్తామని తెలిపారు. అలాగే వాహనాలకు ఉన్న పెండింగ్ చలాన్లు కట్టివేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నియంత్రణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

### జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ



**అనంతపురం, జూలై 25 నవభూమి** జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు ప్రతి శాఖ సమన్వయంతో పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ శివ్ నారాయన్ శర్మ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లో ని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఎన్ సి ఓ ఆర్ డి ( నార్కో కోఆర్డినేషన్ సెంటర్) జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించి పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగించడం వల్ల జరిగే అనర్థాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టవలసిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా జిల్లాలో డ్రగ్స్, గంజాయి తదితర మాదకద్రవ్యాల నియంత్రణ కోసం ప్రభుత్వ శాఖలు సమన్వయంతో కృషి చేయాలని ఆదేశించారు. మాదకద్రవ్యాలకు సంబంధించి గంజాయి సాగు లాంటివి ఎక్కడైనా జరుగుతున్నట్లు తెలిస్తే టోల్ ఫ్రీ నంబర్ 1972 కు సమాచారం అందించాలని తెలిపారు. అలాగే అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యాసంస్థలు, హాస్టల్స్, కాలేజీలు, యూనివర్సిటీలు తదితర ప్రాంతాల్లో కూడా టోల్ ఫ్రీ ని ఏర్పాటు చేసి డ్రగ్స్ సరఫరా మరియు వినియోగం లేకుండా గట్టి నిఘా పెంచి చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామ వార్డు సచివాలయాల ద్వారా కూడా డ్రగ్స్ సంబంధిత సమాచారం సేకరించి ఆయా శాఖలకు సమాచారం అందించాలని అలాగే ప్రజల్లో కూడా వీలైనంతగా అవగాహన కల్పించాలని ఇన్చార్జి కలెక్టర్ ఆదేశించారు. ప్రతి శాఖ ఈ అంశంలో తీసుకున్న చర్యలపై ప్రతి మాసానికి ఒకసారి నివేదికనుఅందజేయాలన్నారు. డ్రగ్స్ కేసులో ఎదుర్కొంటున్న బాధితులకు కౌన్సిలింగ్, డి- అడిక్షన్ సెంటర్స్ ద్వారా సహాయం అందించాలని ఆదేశించారు. ముఖ్యంగా డ్రగ్స్ విభాగం అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ, డ్రగ్స్ ఇన్స్పెక్టర్లు తమ నియంత్రణ ప్రాంతంలో ఉన్న మెడికల్ ఏజెన్సీలు మరియు మెడికల్ షాపులలో డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా ఎన్ .ఆర్. ఎక్స్. డ్రగ్స్ ఇవ్వకూడదని స్పష్టంగా చెప్పి అందుకు సంబంధించి రిజిస్టర్ లో వివరాలు నమోదు చేయించుకునే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అన్ని ప్రభుత్వ శాఖల కార్యాలయం వద్ద డ్రగ్స్ వ్యసనం నియంత్రణకు సంబంధించిన ప్రచార అవగాహన గోడ పత్రికలను మరియు ఈగల్ ట్రోఫీ నంబర్ ఉన్న ప్రచార సామాగ్రిని అతికించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో పట్టణ డీఎస్పీ శ్రీనివాసరావు, రూరల్ డిఎస్పి వెంకటేశ్వర్లు, డి సి ఆర్ బి.సిఐ హరినాథ్, ఈగల్ వింగ్ ఇన్స్పెక్టర్ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## జీవో నెంబరు 77ను రద్దు చేయాలి

**నందికొట్కూరు - నవభూమి:** పీజీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను దూరం చేసే జీవో నెంబర్ 77ను ఎప్పుడు రద్దు చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు భాస్కర్ డిమాండ్ చేశారు. పట్టణంలోని సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న విద్యా వ్యతిరేక విధానాలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణను రూపొందించేందుకు ఆగస్టు 4, 5, 6 తేదీల్లో నంద్యాల నగరంలో రాష్ట్ర తరగతులు నిర్వహిస్తు న్నామని తెలిపారు. రాష్ట్ర విద్యా, వైజ్ఞానిక తరగతులను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. విదేశీ విశ్వవిద్యాలయాలను దేశంలోకి ఆహ్వానిస్తూ యూనివర్సిటీలను ప్రైవేటీకరణ చేస్తున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం విద్యను నిర్వీర్యం చేస్తూ ప్రాథమిక పాఠశాలలను మూసివేసే జీవో 19, 20 లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు జునైద్‌బాషా, నంద్యాల కార్యదర్శి రాంబాబు, రాష్ట్ర నాయకులు ఆది, రమణ, డివిజన్ నాయకులు జగదీష్, అజయ్, శ్యామ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

